APTEL/25/A2843

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి :01 సంచిక :39 ప్రకాశం సోమవారం 03-11-2025 పేజీలు:4 వెల:2/-

క్రైం కౌంటర్
రిపోర్టర్లు కావలెను
తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349

# మహిళా జట్టు చరిత్ర సృష్టించింది




**.డీప్తి శర్మ – 5 వికెట్లు (39 పరుగులు)**
**.పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్, రజేశ్వరి గైక్వాడ్ – కీలక వికెట్లు**
**.దక్షిణాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌట్**

నవి ముంబైలోని డి.వై. పాటిల్ స్టేడియంలో ఆదివారం రాత్రి చరిత్ర సృష్టించబడింది. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత మహిళా జట్టు అద్భుతమైన ప్రదర్శనతో దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగుల తేడాతో ఓడించి ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. ఇది భారత మహిళలకి తొలిసారిగా వన్డే ప్రపంచకప్ కిరీటం, దేశమంతా సంబరాల్లో మునిగిపోయింది.భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలో ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా నిలిచింది. టాస్ గెలిచిన భారత జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 50 ఓవర్లలో 298 పరుగులు చేసింది. షఫాలి వర్మ అద్భుతమైన ఆరంభం ఇచ్చి 87 పరుగులతో మెరిసింది. ఆమె ధాటికి దక్షిణాఫ్రికా బౌలర్లు తలవంచక తప్పలేదు. మరోవైపు స్మృతి మంధాన 47 పరుగులు చేసి మంచి భాగస్వామ్యం అందించింది.మధ్యలో జెమిమా రోడ్రిగ్స్ 38 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ని స్థిరపరిచింది. చివర్లో డీప్తి శర్మ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అద్భుతంగా ఆడింది. ఆమె 58 పరుగులు చేసి, అనంతరం బౌలింగ్‌లో 5 వికెట్లు తీశారు. ఆమెకే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' బహుమతి దక్కింది.దక్షిణాఫ్రికా జట్టు తరపున లారా వోల్వార్డ్‌ట్ ఒక అద్భుతమైన సెంచరీ (101 పరుగులు) సాధించింది. కానీ ఆమె ఆ కృషి విజయంలోకి మారలేదు. భారత బౌలర్లు చక్కగా సమన్వయంతో బౌలింగ్ చేసి ప్రత్యర్థిని 246 పరుగులకే ఆలౌట్ చేశారు.మ్యాచ్ అనంతరం హర్మన్‌ప్రీత్ కౌర్ కన్నీరు ముంచెత్తుతూ "ఇది మా జీవితంలోని గొప్ప క్షణం. ఎన్నో ఏళ్లుగా ఈ కిరీటాన్ని గెలుచుకోవాలని కలలు కనాము. ఈ రోజు ఆ కల సాకారమైంది" అని చెప్పింది. ఆమె మాటలతో స్టేడియంలో ఉన్న అభిమానులు ఘోషలతో మార్మోగారు. భారత మహిళా జట్టు గతంలో 2005, 2017లో ఫైనల్‌కి చేరుకున్నప్పటికీ, విజయం మాత్రం దొరకలేదు. ఈసారి హోమ్ గ్రౌండ్‌లో ఆడుతూ అద్భుతమైన సమిష్టి ప్రదర్శనతో ఆ లోటును తీర్చింది. దేశ వ్యాప్తంగా ప్రజలు ఈ విజయాన్ని స్వాతంత్ర్య దినోత్సవం తరహాలో జరుపుకున్నారు. ముఖ్యంగా యువతుల్లో ఈ విజయంతో క్రికెట్‌పై మక్కువ మరింత పెరిగింది. సోషల్ మీడియాలో "జై హింద్", "వుమెన్స్ పవర్ ఆఫ్ ఇండియా", "హర్మన్‌ప్రీత్ సేన జయహో" వంటి హ్యాష్‌ట్యాగులు ట్రెండింగ్‌లోకి వచ్చాయి.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌప ది ముర్ము, అలాగే క్రీడా మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విజయంపై భారత మహిళా జట్టును అభినందించారు. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, సెక్రటరీ జయ్ షా కూడా భారీ నగదు బహుమతిని ప్రకటించారు. జట్టులోని ప్రతి ఆటగాడికి రూ. 1 కోటి చొప్పున ప్రోత్సాహక రుసుము ఇవ్వనున్నట్లు తెలిపారు.

## బాలవిహార్ శిక్షణా తరగతులు



ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:- నగరములోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం., చిన్మయ మిషన్ సంయుక్తంగా శ్రీగిరి గో క్షేత్ర భవనంలో గత మూడు నెలలుగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణా తరగతులు విద్యార్థుల మేధస్సుకు మరింత పదును పెట్టేలా సాగుతూ వారిని ప్రజ్ఞానిధులుగా తీర్చిదిద్దేందుకు దోహదం చేస్తున్నాయి, మాతృ భాష తెలుగులో చక్కగా మాట్లాడుతూ కథలను చెబుతూ... అంత్యాక్షరి పోటీలో ఉత్సాహంతో పాల్గొంటూ భగవద్గీత శ్లోకాలను అప్పగిస్తూ.. బొమ్మల రామాయణం పుస్తకంలోని బొమ్మలకు రంగులు అద్దుతూ రేపటి తరం ఆశాజ్యోతులమని వారు నిరూపిస్తున్నార.. విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న శక్తి సామర్ధ్యాలను వెలికి తీసే విధంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు.. చిన్మయ మిషన్ ప్రతినిధులు చేస్తున్న కృషిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనంలో జరిగిన శిక్షణా తరగతులకు నెల్లూరు చిన్మయ మిషన్ కు చెందిన పవిత్ర చైతన్య ఆధ్వర్యం వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. ధర్మకర్తల మండలి ప్రతినిధులు పర్యవేక్షించారు.

## లింగ సముద్రం ఎస్టియు అధ్యక్షుడిగా రావి మల్లికార్జున



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, ఎస్టియు జోన్ కార్యాలయం లో కజోన్ సమావేశం ఆది వారం జరిగింది. ఈ సమావేశంలో లింగ సముద్రము మండలానికి ఎస్ టి యు అధ్యక్షుడు గా రావి మల్లికార్జునని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు . ఈ సమావేశంలో 12 వ పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు చేయాలని, వెంటనే ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## రైతులను ఆదుకుంటాం



3 లో

## టవర్ ఎక్కిన యువకుడు..



3 లో

## సైబర్ నేరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి..



2 లో

# ఘనమైన నివాళులు






- **మేకపాటి గౌతంరెడ్డి కి ఘనమైన నివాళులు అర్పించిన జంకె వెంకటరెడ్డి....**
- **సయ్యద్ గౌస్ మోహిద్దీన్....**

క్రైమ్ కౌంటర్ న్యూస్ నెల్లూరు:-
దివంగత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి గౌతమ్ రెడ్డి జయంతి సందర్భంగా నెల్లూరు నందు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌతంరెడ్డిని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు జిల్లా పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు అభివృద్ధి కోసం మేకపాటి గౌతంరెడ్డి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు..వైసిపి పార్టీ అభివృద్ధి కోసం ఆలు పెరగని పోరాట యోధుడిలా కృషి చేసారన్నారు..వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెచ్చిన నేతగా గౌతంరెడ్డి నిలిచారని పేర్కొన్నారు..గౌతమ్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు.. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్, తిరుపతి రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేటు తప్పదు...

- **పూర్వపు పీడీ శీనారెడ్డి అక్రమాలపై దృష్టి సారించిన ఉన్నతాధికారులు..**
- **24 అభియోగాలపై సంజాయిషీ కోరుతూ తాఖీదులు..**
- **కఠిన చర్యలకు కలెక్టర్ సిఫార్సు చేసిన ఎనిమిది నెలల అనంతరం చర్యలకు సిద్ధం..**



జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)లో అవినీతి అనకొండగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్వపు పీడీ కె.శీనారెడ్డి అక్రమాలపై చర్యలకు ఎట్టకేలకు ఉన్నత స్థాయిలో కదలిక వచ్చింది. ఆయన ప్రస్తుతం గుంటూరు డివిజనల్ సహకార శాఖ అధికారిగా ఉన్నారు. అవినీతి, అక్రమాలు.. నిధుల దుర్వినియోగంపై సమగ్ర నివేదికతోపాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఎనిమిది నెలల క్రితం నాటి కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇప్పటికి ఈ అంశంపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించా రు. కలెక్టర్ నివేదికలో పేర్కొన్న 24 అంశాలపై వివరణ కోరుతూ ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ (అభియోగ పత్రం)ను శీనారెడ్డికి పంపుతూ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చారు. నోట్‌ను అందుకున్న పది రోజుల్లోపు లిఖితపూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని అందులో ఆదేశించారు. ఉత్తర్వుల కాపీలను శీనారెడ్డితోపాటు వ్యవసాయ, సహకార, పీఆర్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులు, కలెక్టర్‌కు పంపారు.

# గడప గడపకు వెళ్లి..



జిల్లావ్యాప్తంగా శనివారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా సాగింది. పేదల సేవలో ప్రభుత్వం పేరుతో ప్రతినెలా 1న పింఛన్ల పంపిణీని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. స్థానికంగా మంత్రి నుంచి సచివాలయ సిబ్బంది వరకు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, అధికార యం త్రాంగం ఇందులో భాగస్వాములు కావాలని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. తదనుగుణంగా జిల్లా వ్యాప్తంగా ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయ సిబ్బంది తమ పరిధిలో పింఛన్ల పంపిణీని చేపట్టారు. జిల్లాకు ఈనెలకు సంబంధించి 2,83,704 మంది లబ్ధిదారులకు రూ.125.39 కోట్లు మంజూరయ్యాయి. వీటి పంపిణీకి 5,495 మంది సిబ్బందిని కేటాయించారు. ఉదయం పది గంటలకే 75శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. సాయంత్రం నాలుగు గంటల సమయానికి 89.82 శాతంతో 2,54 ,923 మంది లబ్ధిదారులకు రూ.111.89 కోట్ల నగదు పంపిణీ చేశారు. మిగిలిన లబ్ధిదారులకు సాయం త్రంఅందజేశారు. కొద్దిమంది అందుబాటులో లేకపోగా వారికి తర్వాత ఇవ్వనున్నారు.

# సైబర్ నేరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి..



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, మండలంలోని ఓగూరు గ్రామంను సందర్శించి గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే దుష్ప్రభావాల గురించి, ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి సిఐ అన్వర్ భాషా వివరించారు., జూదం ఇతర సామాజిక దురాచారాల గురించి వివరించారు, సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై బిబి మహేంద్ర నాయక్ ,గ్రామ పెద్దలు, ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టం రూ.266.51



మొంథా తుఫాన్ జిల్లాకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కుండపోత వర్షం కురవడంతో వివిధ శాఖలకు రూ.266.51 కోట్ల మేర నష్టం వాటిల్లింది. అందులో ప్రధానంగా రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఒక్క ఆర్‌అండ్‌బీ శాఖకే రూ.180.66 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.70.41 కోట్ల మేర నష్టం జరిగింది. విద్యుత్‌శాఖకు రూ.3.36కోట్లు, నగరపాలక, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో రూ.10.91 కోట్ల మేర మేర నష్టం వాటిల్లింది. మత్స్యశాఖకు రూ.88 లక్షలు, పశుసంవర్ధకశాఖకు రూ.19 లక్షలు నష్టం జరిగింది. జిల్లాలో 11,114 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. అందులో వ్యవసాయశాఖ పరిధిలో 10, 274 హెక్టార్లలో పలు రకాల పంటలు, ఉద్యానవన శాఖ పరిధిలో 870 హెక్టార్లలో వివిధ తోటలు ఉన్నాయి. గృహా లు 47 దెబ్బతిన్నాయి. ఈ మేరకు ఆయా శాఖల ద్వారా ప్రాథమికంగా అంచనా వేసి కలెక్టరేట్‌కు పంపారు. కలెక్టరేట్ నుంచి ప్రభుత్వానికి నివేదించారు.

# బాధితులకు ప్రభుత్వం అండ



తుఫాన్ కారణంగా పనులకు వెళ్లలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలిచిందని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. పంచాయతీ కార్యాల యం ఆవరణలో పునరావాస బాధితులకు బియ్యం, ఆర్థిక సాయాన్ని ఎరిక్షన్‌బాబు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరదృష్టి ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో ముందు జాగ్రత్త చర్యలతో తుఫాన్ నుంచి ప్రాణనష్టం లేకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా గట్టెక్కామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఈవో శివకోటేశ్వరరావు, ఎంఈవో మస్తాన్ నాయక్, ఏవో జవహర్‌లాల్ నాయక్, సర్పంచ్ చిత్తూరిహారిక, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ మాబు, నాయకులు దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, పబ్బతి సుబ్బారావు, కటికల శ్రీనివాసులు, దర్శనం దేవయ్య, ఒంటేరు రాఘవ, ఐటీడీపీ బాబు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకుంటాం




3 లో

# రైతులను ఆదుకుంటాం



రైతు లను ప్రభుత్వం ఆదుకుంటుందని టీడీపీ నియో జకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నా రు. శనివారం ఆమె మండలంలో పర్యటించారు. ముందుగా పడమరవీరాయపాలెం వద్ద కోతకు గురైన రోడ్డును పరిశీలించి అధికారులతో మా ట్లాడారు. వెంటనే అంచనాలు తయారుచేసి మ రమ్మతులు చేపట్టాలని సూచించారు. కురిచేడు వస్తుండగా వెంగాయపాలెం బీసీ కాలనీకి చెం దిన మహిళలు తమ గృహాలలోకి వచ్చిన నీటిని చూపారు. వర్షపు నీటిని వెంటనే తొలగించాల ని ఎంపీడీవోకు సూచించారు. దేన కొండ గ్రామం వద్ద దెబ్బతిన్న పత్తి, పొగాకు తోటలను పరి శీలించి వ్యవసాయాధికారులతో మాట్లాడా రు. రైతులకు న్యాయం చేయాలని సూచించారు. సా మాజిక పింఛన్లనూ పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపు వల్లనే మొంథా తుఫాన్‌తో ప్రాణనష్టం జరగలేదన్నారు. వృద్ధులు, వితంతువులకు పిం ఛన్లు అందిస్తున్న ఘనత చం ద్రబాబుదేనని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భం గా పాత పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో టీడీపీ నియో జకవర్గ నాయకుడు కడియాల లలిత్‌సాగర్, పార్టీ మండల అధ్యక్షుడు పిడతల నెమిలయ్య, నాయకులు కాట్రాజు నాగరాజు, బొల్లేపల్లి ఆదినారాయణ, గొట్టిపా టి వెంకటేశ్వర్లు, కిలారి కొండయ్య, కాళ్ళ వెంకటేశ్వర్లు, బెల్లం సత్యనారాయణ, బాలయ్య, డిష్ వెంకటేశ్వర్లు, నరసింహారావు, మక్కెన లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొ న్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న చప్టాలు



మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు అన్నీ రకాలుగా నష్టం జరిగింది. దర్శి ప్రాంతంలో పంటలతో పాటు రోడ్లు, బ్రిడ్జిలు, చప్టాలు దెబ్బతిన్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దర్శి-ఆరవల్లిపాడు రోడ్డులో తూర్పువెంకటాపురం వద్ద పెద్దవాగుపై నిర్మించిన లోలెవల్ బ్రిడ్జి పూర్తిగా దెబ్బతింది. తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఈవాగు ఉధృతంగా ప్రవహించింది. అంచులు కొట్టుకొని పోవటంతో వాగు, ఎన్ఏపీ పైప్‌లైన్ ధ్వంసమయ్యాయి. దీంతో ఎగువప్రాంత గ్రామాలకు మంచినీరు నిలిచిపోయింది,. దర్శి-పొదిలి రోడ్డులో కాటేరువాగుపై సుమారు 70 ఏళ్ల క్రితం నిర్మించిన చప్టా పూర్తిగా దెబ్బతింది. గతంలోనే బ్రిడ్జి సామర్థ్యం కోల్పోయి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఈవాగు ఉధృతంగా ప్రవహించడంతో ఇరువైపులా అంచులు మరింత కొసుకుపోయి ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాజంపల్లి - బొద్దికూరపాడు రోడ్డులో లక్ష్మీనారాయణపురం వద్ద వాగుపై నిర్మించిన లోలెవల్ బ్రిడ్జి కూడా దెబ్బతింది. దెబ్బతిన్న బ్రిడ్జిలకు మరమ్మతులు చేయకపోతే ఏ నిమిషంలోనైనా కూలే ప్రమాదముంది. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# టవర్ ఎక్కిన యువకుడు..



ప్రేమించిన యువతితో పెళ్లి కోసం ఓ యువకుడు ప్రాణాలను సైతం పణంగా పెట్టాడు. 150 అడుగుల టవర్ ఎక్కి హై ఓల్టేజ్ లవ్ డ్రామాకు తెర తీశాడు. దాదాపు 16 గంటల పాటు టవర్‌పైనే గడిపాడు. ఈ సంఘటన మధ్య ప్రదేశ్‌లో ఆదివారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. శివ్‌పురి జిల్లాలోని బమోర్ కాలా గ్రామానికి చెందిన శైలేంద్ర.. అదే ప్రాంతానికి చెందిన ఓ అమ్మాయి ప్రేమించుకున్నారు. ఇద్దరూ పెళ్లి చేసుకుందామని అనుకున్నారు. అయితే, అమ్మాయి ఇంట్లో వాళ్లు ఈ పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో శైలేంద్ర మనస్తాపానికి గురయ్యాడు. శనివారం అశోక్ నగర్ జిల్లా, పండరి గ్రామంలోని 150 అడుగుల టవర్ ఎక్కాడు. ప్రియురాలితో పెళ్లి చేస్తానంటేనే కిందకు దిగుతానని పట్టుబట్టాడు. అలా శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు పైనే ఉండిపోయాడు.గ్రామస్తులు, పోలీసులు, ఆఖరికి కుటుంబసభ్యులు ఎంత చెప్పినా అతడు వినలేదు. పెళ్లికి ఏర్పాట్లు చేస్తేనే కిందకు వస్తానన్నాడు.ప్రియురాలితో పెళ్లి చేయకపోతే కిందకు దూకుతానంటూ బెదిరింపులకు దిగాడు. ఈ సంభాషణలు మొత్తం ఫోన్ ద్వారా జరిగాయి. ఒకానొక టైంలో అతడి ఫోన్ ఛార్జింగ్ అయిపోయింది. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి పైకి ఎక్కి ఛార్జింగ్ ఉన్న ఫోన్ అతడికి ఇచ్చి వచ్చాడు. మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో అధికారులు హామీ ఇవ్వటంతో అతడు కిందకు దిగాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. లీగల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించారు.

# ప్రతిభకు సలాం కొట్టాల్సిందే.




సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతిరోజు కొన్ని వందల వీడియోలు మన కళ్ల ముందుకు వస్తున్నాయి. వాటిల్లో కొన్ని అందర్నీ ఆకట్టుకుంటూ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఎవరైనా తమ ట్యాలెంట్ ఉపయోగించి చేసే నూతన ఆవిష్కరణలకు సంబంధించిన వీడియోలు చాలా మందిని ఆకట్టుకుంటున్నాయి. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతిరోజు కొన్ని వందల వీడియోలు మన కళ్ల ముందుకు వస్తున్నాయి. వాటిల్లో కొన్ని అందర్నీ ఆకట్టుకుంటూ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఎవరైనా తమ ట్యాలెంట్ ఉపయోగించి చేసే నూతన ఆవిష్కరణలకు సంబంధించిన వీడియోలు చాలా మందిని ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే అలాంటి ఎన్నో జుగాడ్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రస్తుతం అలాంటిదే మరో వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది @mdtanveer87 అనే ట్విటర్ యూజర్ ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వైరల్ అవుతున్న ఆ వీడియో ప్రకారం.. ఒక వ్యక్తి రోడ్డు మీద వెరైటీ వాహనంపై ప్రయాణిస్తున్నాడు. చూడడానికి అది పాత వస్తువులతో తయారు చేసిన కారులా కనిపిస్తోంది. ఆ వీడియోను షేర్ చేసిన వ్యక్తి.. 'కొన్ని కలలు బ్రాండ్‌ల నుంచి కాదు.. కష్టప డి పనిచేయడం ద్వారా ప్రకాశిస్తాయి. ఇది కారు కాదు.. ఒక ఆలోచన. మీరు కోరుకుంటే, మీ స్వంత చేతులతో అసాధ్యమైన వాటిని సృష్టించవచ్చు' అని కామెంట్ చేశారు. ఈ వెరైటీ వాహనానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.ఆ వైరల్ వీడియోను ఇప్పటివరకు వేల మంది వీక్షించారు. వందల మంది ఆ వీడియోను లైక్ చేశారు. ఆ వీడియోపై నెటిజన్లు తమ స్పందనలను తెలియజేశారు. భారతదేశంలో ప్రతిభకు కొరత లేదని, సరైన మార్గదర్శకత్వం మాత్రమే అవసరమని ఒకరు కామెంట్ చేశారు. ప్రతి ఒక్కరికీ మెదడు ఉంటుందని, దానిని ఎలా ఉపయోగిస్తారనే దానిపైనే అతడి పయనం ఆధారపడి ఉంటుందని మరొకరు పేర్కొన్నారు.

# తిలకించి పులకించారు...



పవిత్రకార్తీక మాసం క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా ఆదివారం రాత్రి హంస వాహనంపై కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవుడి కోనేటిలో విహరించారు. అంతకు ముందు స్వామివారిని ప్రత్యేక పల్లకీలో ఆశీనులు గావించి దిగువ దేవస్థానం నుంచి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల మధ్య కిలోమీటరు దూరంలో ఉన్న దేవుడి కోనేరు వద్దకు చేర్చారు. అక్కడ దేవుడి కోనేటిలో సిద్ధంగా ఉంచిన హంస వాహనంపై లక్ష్మీనరసింహస్వామి ఆశీనులు గావించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పరాసర రంగరాజభట్టర్ స్వామి ఆధ్వర్యంలో పెద్దింటి, పెరవలి, పెదపాటి అనువంశిక అర్చక స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మినరసింహస్వామి హంస వాహనం దేవుడి కోనేటిలో మూడు సార్లు విహరించారు. కన్నుల పండువగా జరిగిన ఈ తెప్పోత్సవాన్ని కోరుకొండ పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు తిలకించి.. పులకించారు.తెప్పోత్సవం అనంతరం ప్రత్యే క వేదికపై శ్రీ లక్ష్మి నరసింహస్వామిని ఆశీనులను గావించి సేవాకాలం నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు, రాజానగరం ఏఎంసీ చైర్మన్ తనకాల వెంకటరమణ, నాగేశ్వరరావు దంపతులు, కోరుకొండ సర్పంచ్ లక్ష్మిసరోజవీరగణేష్ దంపతులు పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల భద్రతకు పటిష్ఠ చర్యలు



4 లో

# ఆలయాల భద్రతకు పటిష్ఠ చర్యలు



ఆలయాల భద్రతకు కూటమి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ ఎన్ మాధవ్ అన్నారు. ఆదివారం ఎంపీ సీఎం రమేష్‌తో కలిసి ఘటన జరిగిన వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన దురదృష్టకర మన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఆలయాలపై ప్రభుత్వం ఒక పాలసీని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంద న్నారు. భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తూ.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన ఆవశ్యకతపై ప్రభుత్వం మంచి ఆలోచనతో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.రెండు లక్షల చొప్పున అందించినట్టు తెలిపారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, పలాస నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త వెంకన్న చౌదిరి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎస్.తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'KGF చాప్టర్ 2'ని బీట్ చేసిన 'కాంతార చాప్టర్ 1'



కన్నడ హీరో రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'కాంతార'. 2022లో వచ్చిన ఈ మైథలాజికల్ యాక్షన్ ఫిల్మ్ ఘన విజయం సాధించింది. మూడేళ్ల తర్వాత దానికి ప్రీక్వెల్ గా 'కాంతార: చాప్టర్ 1' చిత్రాన్ని రూపొందించారు. దసరా కానుకగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా, ఆ అంచనాలను అందుకుంది. బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించింది. రీసెంట్ గా ఓటీటీలోకి కూడా వచ్చేసింది. అయితే ఇప్పుడు ఈ సినిమా 'KGF చాప్టర్ 2' రికార్డులను కూడా బ్రేక్ చేసినట్లు తెలుస్తోంది.'కాంతార: చాప్టర్ 1' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.850 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. హిందీలో రూ.212 కోట్లు కలెక్ట్ చేసింది. తెలుగులో రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కర్ణాటకలో ఈ సినిమా రూ.250 కోట్ల వసూళ్లను క్రాస్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో 'KGF చాప్టర్ 2' కర్ణాటక కలెక్షన్స్ ను అధిగమించినట్లు తెలుస్తోంది. కన్నడ చలనచిత్ర పరిశ్రమ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన 'KGF చాప్టర్ 2' సినిమా.. రూ.1000 కోట్ల క్లబ్ లో చేరిన కన్నడ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ దగ్గర రూ. 1200 - 1250 కోట్ల వరకూ కలెక్షన్స్ అందుకుంది. ఇప్పుడు 'కాంతార: చాప్టర్ 1' సినిమా రూ.850 వసూళ్లతో అత్యధిక గ్రాస్ రాబట్టిన రెండో కన్నడ చిత్రంగా రికార్డులకెక్కింది. కాకపోతే కర్ణాటకలో 'కేజీఎఫ్ 2' సినిమా రూ.183 కోట్లు వసూలు చేయగా.. ఇప్పుడు 'కాంతార 1' ఏకంగా రూ. 250 కోట్లు కలెక్ట్ చేసి, రాష్ట్రంలో ఈ ఘనత సాధించిన మొదటి చిత్రంగా హిస్టరీ క్రియేట్ చేసినట్లు తెలుస్తోంది.అయితే 'కేజీఎఫ్ 2' కర్ణాటక వసూళ్లను 2022 లో వచ్చిన 'కాంతార' కూడా బీట్ చేసినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. 'కాంతార' మూవీ కన్నడ రాష్ట్రంలో రూ.184.50 కోట్ల గ్రాస్ అందుకున్నట్టు చెబుతున్నారు. ఏదైతేనేం రిషబ్ శెట్టి తన కాంతార సినిమాతో ఏకంగా కన్నడ బాహుబలిగా చెప్పుకునే 'KGF 2' కలెక్షన్స్ ను బీట్ చేశారు. ఇది నిజంగా విశేషమనే చెప్పాలి.

# మరో ఛాలెంజింగ్ రోల్‌లో కీర్తి సురేష్



'రౌడీ జనార్దన్' సినిమాలో కీర్తి సురేష్ వేశ్య పాత్రలో కనిపించనుందన్న వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటివరకు పద్ధతిపాటుగా కనిపించిన కీర్తి, ఇటువంటి బోల్డ్ పాత్ర చేస్తుండటం అభిమానులకు షాక్‌గా మారింది. అయితే ఇప్పటివరకు ఈ వార్తపై కీర్తి సురేష్ గానీ, మూవీ యూనిట్ గానీ అధికారికంగా స్పందించలేదు. ఇదిలా ఉండగా, నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో కయాదు లోహర్ కూడా వేశ్య పాత్రలో నటిస్తోందని మరో గాసిప్ వినిపిస్తోంది. ఈ రెండు అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటనలు వచ్చే వరకు ఇవన్నీ ఊహాగానాలేనని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ప్రేక్షకుల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించాలంటే వంద సినిమాల్లో నటించనక్కర్లేదు. ఒక్క మంచి సినిమాలో నటించినా చాలు వాళ్లు గుండెల్లో పెట్టుకుంటారు. అలాంటి అదృష్టమే కీర్తి సురేష్ ది. 2016లో 'నేను శైలజ'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళ బ్యూటీ.. నేను లోకల్, మిస్ ఇండియా, గుడ్ లక్ సఖి, అజ్ఞాతవాసి, రంగ్‌దే, సర్కారు వారి పాట వంటి సినిమాల్లో నటించింది. 2018లో నాగ్ అశ్విన్ డైరెక్షన్లో వచ్చిన 'మహానటి' గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. సావిత్రి బయోపిక్‌గా తెరకెక్కిన 'మహానటి' చిత్రం కీర్తి సురేష్ కెరీర్‌నే మార్చేసింది. సహజ నటనతో తెలుగు వారికి దగ్గర కావడంతో పాటు ఉత్తమ నటిగా జాతీయ అవార్డు సైతం అందుకుంది. అయితే ఆ తర్వాత తెలుగులో ఆమె నటించిన పెద్దగా ఆడకపోవడంతో తమిళ, మలయాళ ఇండస్ట్రీల వైపు ఆసక్తి చూపించింది.

# 'కాంతార 3'లో తారక్?



కాంతార సినిమాతో రిషబ్ శెట్టి కెరీర్ ఓవర్‌నైట్‌లో మారిపోయింది. కన్నడ వరకు పరిమితమైన ఆయన పేరు పాన్ ఇండియా స్థాయికి ఎదిగింది. ఇప్పుడు కాంతారకు ప్రీక్వెల్ గా రూపొందిన 'కాంతార: ఏ లెజెండ్ ఛాప్టర్ 1' అక్టోబర్ 2న విడుదల కానుంది. ఇదిలా ఉండగా, కాంతార సీక్వెల్‌గా 'కాంతార 3' కోసం రిషబ్ శెట్టి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించబోతున్నాడని తాజా బజ్. చర్చలు పూర్తై ఒప్పందం కూడా కుదిరిందని తెలుస్తోంది. ప్రస్తుతం 'వార్ 2', 'డ్రాగన్', త్రివిక్రమ్ సినిమాలతో బిజీగా ఉన్న ఎన్టీఆర్, ఇప్పుడు రిషబ్ శెట్టి డైరెక్షన్‌లో కన్నడలో అడుగుపెట్టబోతుండటం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. కన్నడ స్టార్ హీరో, జాతీయ ఉత్తమ నటుడు రిషబ్‌శెట్టి కెరీర్‌నే మార్చేసిన సినిమా ' కాంతార ' అప్పటివరకు కన్నడ ప్రేక్షకులకి తప్ప ఇతర భాషల ప్రేక్షకులకి పరిచయం లేని రిషబ్.. ఈ మూవీతో ఒక్క రాత్రిలో స్టార్ అయిపోయాడు. ఆయన నటనకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. కన్నడ స్టార్ కాస్తా పాన్ ఇండియా స్టార్‌గా మారిపోయాడు. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ మూవీ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఈ నేపథ్యంలోనే 'కాంతార'కు ప్రీక్వెల్ తీస్తున్నారు మేకర్స్. 'కాంతార' చిత్రానికి ముందుకు ఏం జరిగింది అన్నది స్టోరీ లైన్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఫస్ట్ పార్ట్ మాదిరిగానే ఇందులోనూ రిషబ్ శెట్టి నటించడంతో పాటు దర్శకత్వం కూడా వహించారు. ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకోగా అక్టోబర్ 2న రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



అయితే 'కాంతార 2' ఇంకా విడుదల కాకుండా మూడో పార్ట్ కూడా తీసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇది 'కాంతార'కు సీక్వెల్‌గా ఉండబోతోందట. 'కాంతార 2' రిలీజ్ అయ్యాక ఈ చిత్రం పట్టాలెక్కనుందని టాక్ వినిపిస్తోంది. అయితే అది నిజం కాదని తెలుస్తోంది. ఎందుకంటే రిషబ్ శెట్టి చేతిలో ఇప్పటికే మూడు నాలుగు చిత్రాలు ఉన్నాయి. ఛత్రపతి శివాజీ బయోపిక్, 'జై హనుమాన్' చిత్రాలతో పాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లో ఓ పీరియాడికల్ యాక్షన్ డ్రామా చేతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాకే 'కాంతార 3'ని సెట్స్ మీదికి తీసుకెళ్లనున్నాడట రిషబ్. 'కాంతార' ఫ్రాంచైజీలో మూడు చిత్రాలకు కలిపి రూ.200 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com